
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.5 । కనిష్ఠం 28.6



ఓటు హక్కు వినియోగించుకోండి.. ఉచిత వైద్య పరీక్షలు పొందండి!

బాన్సువాడ టౌన్, మే 12: ఓటు హక్కు వినియోగించుకోండి.. ఉచితంగా దంత వైద్య పరీక్షలు పొందండి అంటూ బాన్సువాడ పట్టణంలోని రుక్మిణీ దంత వైద్యశాల నిపుణుడు అచ్చుకట్ల జీవన్ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు తమ దంత వైద్యశాలలో చేతికి సిరా గుర్తును చూపించి ఉచితంగా వైద్య పరీక్షలు పొందవచ్చన్నారు.



నేడే పోలింగ్

- లోక్‌సభ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం
- మొత్తం పోలింగ్ కేంద్రాలు 913
- సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు 183
- ఎన్నికల విధులకు మొత్తం 4,460 మంది
- ఎన్నికలకు 1,977 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1,107 వీవీప్యాట్‌ల
- జిల్లా వ్యాప్తంగా 6.80 లక్షల ఓట్లు
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 4,060
- దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- పోలింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాట్లు
- కేంద్ర, రాష్ట్ర నాలుగు పారా మిలటరీ బలగాలు

కామారెడ్డి (ఆంధ్రజ్యోతి), మే 12: కామారెడ్డి జిల్లాలో సోమవారం జరగనున్న జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా యంత్రాంగం పరిధిలోకి వచ్చే కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. ఓటర్ల జాబితాతో పాటు స్లిపులను సైతం సిద్ధం చేసి పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 913 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల విధుల్లో 4 వేల మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారు. ఈ ఎన్నికలకు మొత్తం 1977 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1107 వీవీ ప్యాట్‌లను ఉపయోగిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

జిల్లా వ్యాప్తంగా 6.80 లక్షల ఓట్లు

జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికలకై కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి పరిధిలోకి కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలు రానున్నాయి. ఈ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం ఓట్లు 6,80,921 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 3,28,879 మంది పురుషులు, 3,52,012 మహిళలు కాగా 30 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇందులో 20,962 మంది యువ ఓటర్లు, 3,865 మంది సీనియర్ సిటిజన్లు, 16,503 మంది దివ్యాంగులున్నారు. దీంతో వికలాంగులకు ప్రత్యేక ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వీరి కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు 4,060 ఉన్నాయి. వీరు సైతం ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించారు. ఈ ఓటర్లకు ఇప్పటికే ఓటర్ స్లిప్పులను అధికారులు పంపిణీ చేశారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఏదైన గుర్తింపు కార్డును వెంట పెట్టుకొని పోతే ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలు

కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి పరిధిలోకి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు రానున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలను లోక్‌సభ ఎన్నికల్లోనే ఉపయోగించనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 913 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలకు మొత్తం 1977 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1107 వీవీ ప్యాట్‌లను తరలించారు. కామారెడ్డి నియోజకవర్గంలో 266 పోలింగ్ కేంద్రాలకు గాను 665 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు 332, వీవీ ప్యాట్‌లు 372, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 270 పోలింగ్ కేంద్రాలకు గాను 675 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు 3337, వీవీప్యాట్లు 378, జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలకు 637 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు 318, వీవీ ప్యాట్‌లను ఉపయోగిస్తున్నారు. బాన్సువాడ పోలింగ్ కేంద్రాలు 122 ఏర్పాటు చేశారు.

ఎన్నికల విధుల్లో 4 వేలకు పైగా సిబ్బంది

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలకై సుమారు 4,460 సిబ్బంది విధుల్లో పాల్గొనున్నారు. ఇందులో సెక్టోరియల్ అధికారు లు 94 మంది, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ 2,194 మంది అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 11, మైక్రో అబ్జర్వర్లు 64, వెబ్‌కాస్టింగ్ నిర్వహించే 64 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. 94గా ఎన్నికల రూట్లుగా విభజించారు. మొత్తం 913 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమె రాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించే విధంగా వెబ్‌కాస్టింగ్ పద్ధతిని ఉపయోగించనున్నారు.

పోలింగ్‌కు భారీ బందోబస్తు

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కామారెడ్డి జిల్లాలో జిల్లా పోలీస్‌శాఖ పరిధిలోకి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఈ ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా పోలీస్‌శాఖ, ఎస్పీ సింధూశర్మ ఆధ్వర్యంలో భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు. జిల్లా పోలీస్‌శాఖ 183 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి. ఈ సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో భారీ బందోబస్తుతో పాటు సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. జిల్లా పోలీస్‌శాఖ నుంచి 1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వీరితో పాటు అదనంగా కేంద్ర, రాష్ట్ర రక్షణ శాఖకు సంబంధించిన నాలుగు కంపెనీల పారా మిలటరీ బలగాలు పోలింగ్ ప్రక్రియలో పాల్గొననున్నారు. వీరితో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్ శాఖలకు చెందిన సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు కల్గిన పౌరుడు ప్రశాంత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకునే విధంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే జిల్లాలోని 913 పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బలగాలను తరలించారు.

ప్రలోభ పర్వం

- శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు తెరవెనుక ప్రలోభాలు
- పలుచోట్ల మద్యం, డబ్బుల పంపిణీ చేపట్టారనే ఆరోపణలు
- పోలీసులు గట్టి నిఘా పెట్టినా పలుచోట్ల ప్రలోభాలకు తెర

కామారెడ్డి టౌన్, మే 12: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ముగియడంతో పోటీల్లో ఉన్న అభ్యర్థులు తమ అనుచరులతో ప్రలోభాల పర్వానికి తెర లేపారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు రహస్య మంతనాలు చేపట్టారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల వారీగా ముఖ్యనేతలు కార్యకర్తలను కలవడం, ఫోన్‌లో మాట్లాడటంలో నిమగ్నమయ్యారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం, బూత్‌ల నిర్వహణపై చర్చించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో అధికారులు తలమునకలయ్యారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు ప్రలోభాలకు అన్ని పార్టీల నాయకులు ఓటర్లకు ఎర వేశారు.

అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం ముగియడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. మద్యం, డబ్బు పంపిణీ, ఇతర ప్రలోభాలను నియంత్రించడానికి చర్యలు చేపట్టింది. పలుచోట్ల తనిఖీలు నిర్వహించింది. అయినా కూడా ప్రలోభాల పర్వం ఆగలేదు. మద్యం పంపిణీ యదావిధిగా కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్, ఎక్సైజ్ అధికా రులు దృష్టి పెట్టినా కూడా ప్రలోభాల పర్వం గుట్టు చప్పుడు కాకుండా కొనసాగింది. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

పోలింగ్‌పై ఆసక్తి

బహిరంగ ప్రచారం ముగియడంతో అభ్యర్థులంతా రహస్య మంతనాల్లో మునిగారు. క్షేత్రస్థాయిలో నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రలోభాలు, తాయిలాల ప్రభావం అంతంత మాత్రంగానే ఉండటంతో పోలింగ్ శాతం తగ్గే అవకాశాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికలపై ఆసక్తి తక్కువగా ఉంది. ప్రచారానికి ఎక్కువ సమయం ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎండ తీవ్రతకు అంతంత మాత్రంగానే క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించారు.

గ్రామాలకు తరలిన ఎన్నికల సిబ్బంది


రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

'ధాన్యం తడవకుండా చూసుకోవాలి'

భిక్కనూరు, మే 12: అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సూచించారు. ఆదివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ మేరకు రైతులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు టార్పలిన్‌లు దగ్గర ఉంచుకోవాలని, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేపిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలిని సిబ్బందికి సూచించారు. తిప్పాపూర్ కొనుగోలు కేంద్రానికి అదనంగా మరో రెండు లారీలను సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగాతాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా మేనేజర్ నిత్యానంద్, డిప్యూటీ తహసీల్దార్‌లు కిష్టయ్య, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం, వీవీ ప్యాట్‌లను తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది


ఎన్నికల సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది


డిచ్‌పల్లి సీఎంసీ కేంద్రం వద్ద పోలింగ్ సిబ్బంది

బోధన్ రూరల్, మే 12: బోధన్ డివిజన్‌లో లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు బోధన్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని విజయ మేరి పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి కావాల్సిన ఈవీఎం, వీవీ ప్యాట్‌లను తదితర ఏర్పాట్లు పూర్తి చేసి వారివారి ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గ పరిధిలో 246పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని 24సెక్టార్లుగా విభజించి అధికారులను, పోలీసు సిబ్బందిని వారి ప్రాంతాలకు తరలించామని, పోలింగ్ కేంద్రాలలో మండల స్థాయి అధికారుల ద్వారా వారికి సదుపాయలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బోధన్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల 23వేల మంది ఉన్నారని, అదే విధంగా హోం ఓటింగ్, బ్యాలెట్ ఓటింగ్ పూర్తయిందన్నారు. ఎన్నికల అధికారుల ఆదేశానుసారం 18వ పార్లమెంట్ ఎన్నికలు నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరు స్వచ్ఛందంగా.. ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

● గ్రామాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

ఆర్మూర్ రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో సోమవారం జరగనున్న నేపథ్యంలో సంబంధిత ఎన్నికల సిబ్బంది ఆదివారం ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఆర్మూర్ పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఈవీ ఎంలను, వీవీప్యాడ్‌లను తరలించేందుకు అధికారులతో ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేశారు.ఆర్మూర్ నియోజకవర్గంలోని 22 సెక్టర్లను ఏర్పాటు చేశామని, ప్రతీ సెక్టార్‌కు ఒక గజిటెడ్ అధికారిణి నియమించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీవో రాజాగౌడ్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అధికారులకు, సిబ్బందికి భోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు 22రూట్లలో 56ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.ఈసందర్భంగా ఆర్డీవో రాజాగౌడ్ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.


ఎన్నికల సామగ్రితో కమ్మర్‌పల్లికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

● పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ పరిధి లోని పోలింగ్ కేంద్రాల వదద భద్రతను కట్టుదీట్ట చేశామని ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి తెలిపారు. ఆర్మూర్ పట్టణంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా నిష్పాక్షపాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాని కోరారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు విధులు నిర్వహిసుతన్నారని తెలిపారు.

● పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

ముప్కాల్: నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ముప్కాల్, బాల్కొండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. వారికి ఆయా గ్రామపంచాయతీ సెక్రెటరీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్సై భాస్కరచారి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రా ల్లో పోలీసు సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేశారు.

● ఈవీఎంలతో పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సిబ్బంది

జక్రాన్‌పల్లి: సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

● పోలింగ్ కేంద్రాలకు తరలిన పోలింగ్ అధికారులు

డిచ్‌పల్లి: నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సిద్ధమయ్యారు. అందుకోసం ముందుగానే పోలింగ్‌కేంద్రాలకు ఈవీయంలు, వీవీ ప్యాలెట్ తో కూడిన ఎన్నికల సామగ్రి ని కేటాయించబడిన పోలీంగ్ కేంద్రాలకు తరలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు విధులను కేటాయించిన అధి కారులు ఎన్నికల సామగ్రితో ప్రత్యేక బస్సుల్లో ఆదివారం సాయంత్రం తీసుకెళ్లారు. నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాలకు చెందిన పోలింగ్ సామగ్రిని డిచ్‌పల్లి శివారులో గల సీఎంసీ కళాశాలలో ఎన్నికల అధికారులు పంపిణీ చేశారు. దీంతో సీఎంసీలో ఉదయం నుంచే సందడి వాతావరణం నెలకొంది. పోలింగ్ బూత్ సెక్టర్‌ల వారిగి ఈవీ యంలను పంపిణీ చేశారు. ఈ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, నగర పాలక కమిషనర్ మకరంద్, ఆర్డీవో రాజేందర్ కుమార్, డీఈవో దుర్గాప్రసాద్‌లు, పరిశీలించారు. విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఎన్నికలపై ఇప్పటికే రెండు దపాలుగా శిక్షణ సైతం పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ భద్ర ఏర్పాట్లు చేశారు. వాతావరణ పరిస్థితులల్లో మార్పులు చెంది చల్లబడి ఈదురుగాలులు పెట్టడంతో అక్కడ వేసిన టెంట్లు నెలకొరగడంతో తిరిగి మళ్లీ వేశారు. ఈదురు గాలులు పెట్టడంతో ఉన్నతాధికారులు ఆందోళనకు గురిఅయ్యారు. ఎట్టకేలకు సాయంత్రం వరకు డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో సంబంధిత అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


ఎన్నికల సామగ్రి పంపిణీ చేసిన ఎన్నికల అధికారులు

కమ్మర్‌పల్లి: సోమవారం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నిమిత్తం కమ్మర్‌పల్లి మండంలోని వివిధ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది సహ పోలింగ్ సామగ్రితో ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. కమ్మర్‌పల్లి మండలంలో 14 గ్రామాలలో 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో (రాజన్నసిరిసిల్లా జిల్లా రుద్రంగి మండల పరిధిలోని మానాల, 8 గిరిజన గ్రామాలు, అనుబంధగ్రామం గుడిలింగాపూర్) మొత్తం కలిపి 15936 మంది పురుష ఓటర్లు కాగా 18409 మంది మహిళ ఓటర్లు ఉన్నారు.

ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేనా?

● పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్న అధికారులు, అభ్యర్థులు ● గత పార్లమెంట్ ఎన్నికల్లో 68.37 శాతం నమోదు

● అతితక్కువగా నిజామాబాద్ అర్బన్‌లో పోలింగ్ నమోదు



నిజామాబాద్, మే 12(ఆంధ్రజ్యోతిప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడం లేదు. శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎక్కువ అవుతుండగా పార్లమెంట్‌లో మాత్రం తగ్గుతుంది. పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లు పోటీలో ఉన్నా అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నా ఈ శాతం పెరగడం లేదు. పార్లమెంట్‌కు జరిగే ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు తక్కువ మొత్తంలో వస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 68.37 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. నిజామాబాద్ అర్బన్‌లో అతితక్కువగా పోలింగ్ జరుగగా, బాల్కొండ నియోజకవర్గంలో పోలింగ్ ఎక్కువగా జరిగింది. ఈ ఎన్నికల్లో కూడా ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

● గత పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ 68.37 శాతం

ఆ ఎన్నికల్లో మొత్తం 15లక్షల 52,838 మంది ఓటర్లు ఉండగా 10లక్షల 61,622 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లలో 7లక్షల 37,543 మంది పురుష ఓటర్లు ఉండగా, 4లక్షల 74,024 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 8లక్షల 15,266 మంది ఉండగా, 5లక్షల 87,594 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇతరులు 29 మంది ఉండగా కేవలం నలుగురు మాత్రమే ఓటు వేశారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లు ఉండగా అతితక్కువగా నిజామాబాద్ అర్బన్‌లో పోలింగ్ జరిగింది. ఈ నియోజకవర్గంలో 56.25 శాతం పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో 72.01 శాతం పోలింగ్ జరిగింది. ఈ నియోజకవర్గంలోనే ఎక్కువగా పోలిం గ్ అయ్యింది. బోధన్ నియోజకవర్గంలో 71.94 శా తం, నిజామాబాద్ రూరల్‌లో 71.71 శాతం, ఆ ర్మూర్‌లో 70.47 శాతం, జగిత్యాలలో 70.24 శా తం, కోరుట్లలో 69.09 శాతం పోలింగ్ నమోదైం ది. గత పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ శాతాన్ని మించి పోలింగ్ నమోదు అయ్యే విధంగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌పై దృష్టి కేంద్రీకరించి ఈ దఫా ఎక్కువ మొత్తంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓ టు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పలు డివిజన్‌లలో ర్యాలీలను నిర్వహించడంతో పాటు పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని కోరా రు. పార్లమెంట్ పరిధిలోని మిగతా అసెంబ్లీ సెగ్మెంట్‌లో కూడా పోలింగ్ శాతం పెరిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరితో పాటు అభ్య ర్థు లు కూడా పోలింగ్ శాతం పైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. పోలింగ్ సమయం పెంచడం వల్ల పోలింగ్ శాతం ఈ దఫా పెరుగుతుందని అంచ నా వేస్తున్నారు. ఓటర్లు ఎంత మేరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేయనున్నారో నేడు తేలనుంది.

అంకాపూర్‌లో పోలింగ్ కేంద్రం పరిశీలన

ఆర్మూర్‌రూరల్, మే12: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం సీపీ కల్మేశ్వర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పోలీస్ అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని ఏసీపీ బస్వారెడ్డికి సూచిం చారు. సీపీ వెంట పోలీసు అధికారులు, సీఐ, ఎస్సైలు ఉన్నారు.

● అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి
: ఏసీపీ శ్రీనివాస్

బోధన్‌రూరల్: బోధన్ డివిజన్‌లో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విజయమేరి పాఠశాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అందాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలో 2లక్షల 23వేల ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. 246పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 24సెక్టార్లుగా విభజించి అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి లోక్‌సభ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు.



అంకాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ కల్మేశ్వర్

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాం


దోమకొండలో పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలిస్తున్న కార్యదర్శి

దోమకొండ, మే 12:దోమకొండ మండల కేంద్రంలో మూడు ప్రభుత్వ కార్యాలయాలు, మూడు ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి సౌజన్య తెలిపారు. మొత్తం 6 పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం రాత్రి ఆమె పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమకొండలో ప్రతి పోలింగ్ కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని ఇద్దరు చోప్పన అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ


షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎంపీపీ

దోమకొండ, మే 12: దోమకొండ మాజీ ఎంపీపీ గంగు బాల్‌రాజవ్వ ఆదివారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు.మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గంగు రమేష్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమకొండ, మే 12: మండల కేంద్రానికి చెందిన యూట్యూబ్ విలేకరి గోత్రాల విక్రమ్ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రూ.10వేల ఆర్థిక సహాయం చేయడంతో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బోరెడ్డి కిషన్‌రెడ్డి, కదారి రమేష్, కానుగంటి నాగరాజ్, బొమ్మెర శ్రీనివాస్, బుర్రి రవి కుమార్, పాలకుర్తి శేఖర్, చిట్యాల రాజిరెడ్డి, నాగరాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడే పోలింగ్

బాన్సువాడ టౌన్, మే 12: పార్లమెంట్ ఎన్నికల కోసం సోమవారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు, సిబ్బందికి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

మహిళలు, వికలాంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

● మహిళలు, వికలాంగులు, యువతతో పాటు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాట్లు


మహిళా పోలింగ్ కేంద్రం


యూత్ పోలింగ్ కేంద్రం


మోడల్ పోలింగ్ కేంద్రం

నిజామాబాద్ అర్బన్, మే 12: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహిళలు, వికలాంగులు, యువతతో పాటు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాట్లు చేశారు. ఆ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సదుపాయాలను కల్పించనున్నారు. మహిళల పోలింగ్ కేంద్రాలు నియోజకవర్గానికి ఐదు చొప్పున మొత్తం ఏడు నియోజకవర్గాల్లో 35 పోలింగ్ కేంద్రాలు, వికలాంగులకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక పోలింగ్ కేంద్రం, యువతకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి సంబంధించి ఒకపోలింగ్ కేంద్రం, మోడల్ పోలింగ్ కేంద్రాలు ని యోజకవర్గానికి ఐదుమొత్తం ఏడు నియోజకవర్గాల్లో 35 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక పోలింగ్ కేంద్రాలలో మహిళలకు సం బంధించి మొత్తం మహిళలే, యువతకు సంబంధించి మొత్తం యు వతే, వికలాంగులకు సంబంధించి వికలాంగులే ఓటు వేయాల్సి ఉం టుంది.

● మహిళా పోలింగ్ కేంద్రాలు ఇవే

ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిల్ ఆఫీస్, ఆలూర్ మండలం గుత్ప జెడ్పీహెచ్ఎస్ స్కూల్, డొంకేశ్వర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నందిపేట్ జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల, మాక్లూర్ మండలం గొట్టుముక్కల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, బోధన్ శక్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, సాలూరా ప్రభుత్వ పాఠశాల, రెంజల్ జెడ్పీహెచ్ఎస్, ఎడపల్లి మండలం కుర్నాపల్లి ప్రభుత్వ పాఠశాల, నవీపేట దార్యాపూర్ ప్రభుత్వ పాఠశాల, నిజామాబాద్ అర్బన్‌లో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఐదు పోలింగ్ కేంద్రాలను, నిజామాబాద్ రూరల్‌లో ముబారక్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, మోపాల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, జక్రాన్‌పల్లి అర్గుల్ పాఠశాలలో, బాల్కొండ నియోజకవర్గంలో భీంగల్ మండల పరిషత్ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, వే ల్పూర్ మండలం రామన్నపేట్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, మోతె జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, కొరుట్ల నియోజకవర్గంకు సంబంధించి ఇబ్రహింపట్నం మం డలం అమ్మక్క పేట్ ప్రభుత్వ పాఠశాల, మెట్‌పల్లి బండలింగాపూర్ ప్రభుత్వ పాఠశాల, కొరుట్ల వెంకట్రావ్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాల, మోహన్‌రావుపేట్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, కొరుట్ల శ్రీసరస్వతి శిశుమందిర్, జగిత్యాల్ నియోజకవర్గంలో రాయికల్ సింగారావుపేట్ ప్రభుత్వ పాఠశాల, సారంగపూర్ మండలం పెంబెట్ల ప్రభుత్వ పాఠశాల,జగిత్యాల తిప్పన్నపేట ప్రభుత్వ పాఠశాల, ఫారెస్టుకార్యాలయంగవర్నమెం ట్ నర్సింగ్ కళాశాలలో మహిళాపోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

● వికలాంగుల పోలింగ్ కేంద్రాలు

ఆర్మూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభు త్వ పాఠశాల రామమందిర్, బోధన్ రాకాసిపేట విజయమేరి హైస్కూల్, నిజామాబాద్ అర్బన్‌కు సంబంధించి చైతన్య హైస్కూల్, నిజామాబాద్ రూరల్‌కు సం బంధించి డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల, బాల్కొండకు సంబంధించి భీంగల్ మండల మహిళా సమాఖ్య, కోరుట్లకు సంబంధించి మెట్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం, జగిత్యాల్‌కు సంబంధించి గౌతంమోడల్ స్కూల్‌లలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

● యువత పోలింగ్ కేంద్రాలు

ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి ఆర్మూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బోధన్‌కు సంబంధించి ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ రెంజల్, నిజామాబాద్ అర్బన్‌కు సంబంధించి ఎస్ఆర్ స్కూల్ గంగాస్థాన్, నిజామాబాద్ రూరల్‌కు సంబంధించి డిచ్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల, బాల్కొండకు సంబంధించి భీంగల్ మండల పరిషత్‌ప్రైమరీ స్కూల్ బాపూజీ నగర్, కొరుట్లకు సంబంధించి మేడిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, జగిత్యాలకు సంబంధించి శ్రీ కెవిన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువత కోసం పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు.

'పోలింగ్‌ను పకడ్బందీగా జరిగేలా చూడాలి'


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి టౌన్, మే 12: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరగనున్న పోలింగ్‌ను పకడ్బందీగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలి పారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం నుంచి పోలింగ్ మెటీరియల్స్ తరలింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందిని 27 రూట్ల ద్వారా 27 బస్సులలో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి మార్గదర్శకాలను ఆకలింపు చేసుకుని సిట్టింగ్, కంపార్ట్మెంట్‌లు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, సోమవారం ఉదయం 5.30 గంటలకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభించాలని, ఎటువంటి చిన్న సంఘటనకు, పొరపాటుకు తావివ్వకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈవీఎంల సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే రీప్లేస్ చేయుటకు సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో రంగనాథరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

● ధాన్యం రాశులు తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం రాశులు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులకు తెలిపారు. ఆదివారం తన చాంబర్‌లో జిల్లా సహకార, పౌర సరఫరాల అధికారులు, లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడకుండా కేంద్రాల్లో తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోళ్లను వేగవంతం చేస్తూ కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి బాయిల్డ్ రైస్‌మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల, డిప్యూటీ తహసీల్దార్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు, మేనేజర్ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే లాఠిచార్జ్: ఎస్సై


కేంద్ర బలగాల అధికారులతో మాట్లాడుతున్న ఎస్సై

దోమకొండ, మే 12:పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎవరైన ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, లాఠిచార్జ్ చేస్తామని ఎస్సై గణేష్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్సై దోమకొండతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రబలగాల అధికారులతో మాట్లాడారు. వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలందరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. ఎవరైన నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తే లాఠిచార్జ్ చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీవిల్ పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

● జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ● కామారెడ్డిలో 45.5 మి.మీల వర్షం ● జిల్లా కేంద్రంలో భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యం ● గాంధీగంజ్‌లో వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం ● వేలాది క్వింటాళ్ల ధాన్యం తడవడంతో ఆందోళనలో రైతన్నలు ● వర్షంతో ఇబ్బందులు పడుతూ ఎన్నికల విధులకు తరలిన సిబ్బంది ●అక్కడక్కడ తడిసిన ధాన్యం కుప్పలు


కామారెడ్డిలో కురుస్తున్న వర్షం

కామారెడ్డి టౌన్, మే 12: జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం ఆరబెట్టగా అవి వర్షానికి తడిసిముద్దయ్యాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో అత్యధికంగా 45.5 మి.మీల వర్షపాతం నమోదైంది. దీంతో గాంధీగంజ్‌తో పాటు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయి కొట్టుకుపోయింది. వేలాది క్వింటాళ్ల ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గాంధారి, పాల్వంచ, దోమకొండ, భిక్కనూర్‌లో మోస్తారు వర్షం కురువగా, బీబీపేట, ఎల్లారెడ్డి, సదాశివనగర్, జుక్కల్, మాచారెడ్డి, రామారెడ్డి, తాడ్వాయిలో సాధారణ వర్షపాతం నమోదైంది. కామారెడ్డిలో గంట పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. రాజంపేటలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. లింగంపేట, రామారెడ్డి మండలాల్లో కొబ్బరిచెట్లపై పిడుగులు పడడంతో చెట్లు కాలిపోయాయి. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది వర్షంలో తడుస్తూ విధులకు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● ఆరుగాలపు పంట వర్షార్పణం

ఆరుగాలం కష్టపడి సరిగ్గా చేతికొచ్చిన ధాన్యం అకాల వర్షాలు పడి నీటిపాలు కావడంతో రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. అధికారుల నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించకపోవడం ఫలితంగా అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. జిల్లాలో గత వారం రోజులుగా అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసిపోతుండడంతో రైతన్నలు నష్టాల కడలిలో కొట్టుమిట్టడుతున్నారు. వరి ధాన్యం చేతికి అందడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించగా ఆ ధాన్యాన్ని వర్షం ముంచెత్తుతోంది. ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లోని కొనుగోలు కేంద్రం వద్ద రైతన్నల ధాన్యం రాశులు నీటిపాలవడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరయ్యారు. వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసిపోవడంతో గత కొద్దిరోజులుగా ఎండబెట్టేందుకు పడిన కష్టమంతా వృధా అయిందని వాపోయారు. తడిసిన ధాన్యాన్ని ఎవరు కొంటారని దిగాలు చెందుతున్నారు.

● ఇబ్బందులు పడుతూ ఎన్నికల విధులకు హాజరు

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉండగా కామారెడ్డి నియోజకవర్గంకు సంబంధించి ఈవీఎంలను ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద డిస్ట్రిబ్యూట్ చేశారు. దీంతో కొందరు సిబ్బంది ఈవీఎంలను, వీవీప్యాట్‌లను పట్టుకుని బయలుదేరగా మధ్యాహ్నం వేళ ఒక్కసారిగా వర్షం కురువడంతో పలువురు సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. డిస్ట్రిబ్యూట్ కేంద్రం నుంచి ఉరుకులు పరుగులు తీస్తూ వాహనాలను ఎక్కారు. మరికొంత మంది వర్షంలో తడుస్తూ సామగ్రిని తీసుకువెళ్లాల్సి వచ్చింది. ఈవీఎంలు తడవకుండా అట్టముక్కలను అడ్డుపెట్టిన దృశ్యాలు కనిపించాయి.

● నాగిరెడ్డిపేటలో అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

నాగిరెడ్డిపేట: మండలంలో ఆదివారం మధ్యాహ్నం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. సుమారు గంట పాటు మండలంలో వర్షం భారీగా కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవడంతో ధాన్యం కుప్పలపై రైతులు టాపర్లు కప్పి తడవకుండా ఉండేందుకు నానా తిప్పలు పడ్డారు. ధాన్యం కుప్పల కిందకు వర్షపు నీరు పోయి వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చి సుమారు నెల రోజులు కావస్తున్నా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరగక పోవడంతో మండలంలోని చాలా గ్రామాలలో ఇంకా ధాన్యం రాశులుగా మిగిలి ఉన్నాయి. అకాల వర్షం కురవడంతో ధాన్యం తడుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సొసైటీ అధికారులు, జిల్లా ఉన్నత అధి కారులు వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేసి ధాన్యం కొనుగోలు జరపా లని రైతులు కోరుతున్నారు. ఈదురు గాలులకు మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఓ ఇంటిపై కప్పు రేకులు ఎగిరి కింద పడ్డాయని స్థానికులు తెలిపారు.

● దోమకొండలో గంట పాటు భారీ వర్షం

దోమకొండ: దోమకొండ మండలంలో ఆదివారం మధ్యాహ్నం గంట పాటు భారీ వర్షం కురిసింది. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యం కుప్పలు అక్కడక్కడ తడిసిపోయాయి. ఎండిన ధాన్యం కుప్పలను వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అందుకు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

● అన్ని విధాలుగా పంట నష్టపోయిన అన్నదాతలు

దోమకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో భూగర్భజాలాలు అడుగంటి పోవడంతో 70 శాతంకు పైగా పంటలు ఎండిపోయాయి. పెట్టుబడులు పెట్టిన డబ్బులు కుడా రైతు చేతికి రాకుండా పోయింది.యాసంగిలో ఎకారకు 25 నుంచి 30 క్వింటాళ్లు దిగుబడి రావాలసిన ధాన్యం 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో రైతుకు పంటకు పెట్టిన పెట్టుబడి కుడా రాకుండ పోయింది. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు.

● విత్తనాల నుంచి మొదలుకుని హర్వెస్టింగ్ వరకు

విత్తనాల నుంచి మొదలుకుని హర్వెస్టింగ్ అయ్యే వరకు రైతులు ఎకారకు సుమారు 35 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ దిగుబడి మాత్రం ఎకారకు రూ. 20 వేల వరకు రైతు చేతికి వచ్చింది.దీంతో ఎకారకు రూ. 10 వేల వరకు రైతుకు నష్టం వాటిల్లింది.

● కొన్ని గ్రామాల్లో వడగళ్ల వర్షంకు దెబ్బతిన్న పంటలు

దోమకొండ మండలంలోని కుందారం, లింగుపల్లి, గొట్టిముక్కుల, సంగమేశ్వర్, బిక్కనూర్ మండలంలోని లక్ష్మీదేవునిపల్లి, అంతంపల్లి, బంజర్ల, రాజంపేటతో పాటు ఇతర మండలాల్లో సైతం వడగళ్ల వర్షం కురియడంతో వరి, మొక్కజోన్న పంటలు నిండు పొట్టదశలో ఉండటంతో పంట పూర్తిగా నేలమట్టమయింది.వడగళ్ల వర్షం వలన ఆయా గ్రామాల్లో రైతులు నష్టపోయారు.

● అన్ని విధాలుగా రైతుకు నష్టమే

భూగర్భ జాలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోవడంతో రైతులు నష్టపోయారు. మరోపక్క వడగళ్ల వర్షం కురియడంతో కొన్ని గ్రామాల్లో రైతులు కళ్ల ముందే మొక్కజోన్న, వరి పంటలు నెలమట్టమయింది. కాస్తాకుస్తో చేతికి అందిన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రంలో అరబెట్టిన రైతులకు ధాన్యం ఎక్కువగా ఎండిపోవడంతో మైచర్ 8 నుంచి 12 వరకు రావడంతో పంట వెయిట్ రాక నష్టపోతున్నారు. వీటన్నిటికి తోడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దాన్యం తడిసిపోవడం, వర్షం వరద నీటికి కొట్టుకుపోవడంతో రైతులు అన్ని రకాలుగా నష్టపోతున్నారు. జిల్లా అధికారులు ధాన్యం తరలింపులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల రైతులు కోరుతున్నారు.


గొట్టిముక్కులలో వరి ధాన్యం కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షం


చినూర్ కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యం


వర్షంలో తడుస్తూ పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది


ఆత్మకూర్‌లో ఈదురు గాలులకు ఎగిరి కింద పడిన ఇంటిపైకప్పు రేకులు

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

● బాన్సువాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ రాథోడ్



బాన్సువాడ, మే 12: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బాన్సువాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ రాథోడ్ తెలిపారు. ఆదివారం బాన్సువాడ మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో బీఎల్‌వోలకు ఈవీఎంలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది పోలింగ్ స్టేషన్‌లకు వాహనాల్లో తరలివెళ్లే విధంగా వాహనాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బాన్సువాడ సెగ్మెంట్‌లో 258 బూత్‌లు, 26 సెక్టార్‌లలో 45 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. 12 మోడల్ పోలింగ్ బూత్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అదే విధంగా పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వినియోగించుకోవాలని ప్రజలను ఆయన కోరారు.



పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది

కేంద్రాలకు ఈవీఎం, వీవీ ప్యాడ్‌ల తరలింపు

ఎల్లారెడ్డి, మే 12: నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జీవదాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద నుంచి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులు ఈవీఎం, వీవీ ప్యాడ్లను ఎన్నికల అధికారులకు అందజేసి భారీ బందోబస్తు మధ్య ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని మొత్త 270 పోలింగ్ కేంద్రాలకు 1080 మంది పోలింగ్ అధికారులు, 29 రూట్లలో, 29 మంది రూట్ అధికారులను, 24 మంది మైక్రో అబ్జార్వర్‌లను 540 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విధులలో హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌కుమార్, గిర్దావర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

బీర్కూర్‌లో పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

బీర్కూర్, మే 12: పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జరగనుండటంతో ఎన్నికల అధికారులు, సిబ్బంది ఆదివారం ఆయా గ్రామాలకు చేరుకున్నారు. బీర్కూర్ మండలంలో 28 బూత్‌లు ఉన్నాయి. ఇప్పటికే కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో నుంచి ఈవీఎంలను తీసుకుని అధికారులు, సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో గ్రామాలకు చేరుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించారు. ప్రతీ బూత్‌లో ఓటర్లకు సంబంధించిన ఓటరు లిస్టులో వివరాలు అందుబాటులో ఉంచారు. నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఓటర్లకు మంచినీటి సౌకర్యం కల్పించనున్నారు.

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

రాజంపేట, మే 12: మండలంలోని ఆర్గొండ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని టిప్పర్ ఢీకొని మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ సంపత్ తెలిపారు. శనివారం రాత్రి కుమ్మరి సత్తవ్వ(51) కాలకృత్యాలు తీసుకోవడానికి రోడ్డుపైకి రావడంతో గుర్తు తెలియని టిప్పర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని బాలుడి మృతి

కామారెడ్డి టౌన్, మే 12: కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో ట్రాక్టర్ ఢీకొనడంతో అనే ప్రణీల్‌రావు(11) అనే బాలుడు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన గడ్డమీది నవీన్‌రావు తన పొలం వద్ద ఉన్న ట్రాక్టర్‌ను తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ప్రణీల్‌రావు తన స్నేహితులతో కలిసి అదే దారిగుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. దీంతో ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



• పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న సిబ్బంది





ఓటుకు వేళాయే..



• ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న సిబ్బంది

జిల్లాలో సోమవారం జరగనున్న జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా యంత్రాంగం పరిధి లోకి వచ్చే కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. ఓటర్ల జాబితాతో పాటు స్లిపులను సైతం సిద్ధం చేసి పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 913 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల విధుల్లో 4 వేల మందికి పైగా అధి కారులు, సిబ్బంది పాల్గొనున్నారు. ఈ ఎన్నికలకు మొత్తం 1977 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1107 వీవీ ప్యాట్‌లను ఉపయోగిస్తున్నారు. పోలింగ్ సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

-న్యూస్ నెట్‌వర్క్, కామారెడ్డి













కామారెడ్డిలో వర్షంలో తడుస్తున్న ఎన్నికల సిబ్బంది

ఘనంగా శివపార్వతుల కల్యాణం





అలంకరణలో శివలింగం, వెంకటేశ్వర స్వామి

డిచ్‌పల్లి, మే 12: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) వేంకటేశ్వర స్వామి ఆల యంలో శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో శివ పార్వతుల కల్యాణం వేద బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆదివారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం అనంతరం శంకర జయంతి కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మానందం తెలిపారు.

రూరల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

నిజామాబాద్ రూరల్, మే, 12: నిజామాబాద్ రూరల్ మండలంలో మొ త్తం 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన గుండారంలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిశుభ్ర వాతావరణం, తాగునీటి వసతి, కూర్చోవడానికి బెంచీలు, కుర్చీలతోపాటు వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక చైర్లలు ఏర్పాటుచేసినట్లు ఎంపీవో మధురిమ తెలిపారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

ధర్పల్లి, మే 12: సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ మాలతీ తెలిపారు. ఇందుకు గాను 35 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో 31వేయి పైచిలుకు ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు చేరుకున్నాయని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం

పెద్దబజార్, మే 12: అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ జన్మదినం సందర్భంగా ఆదివారం నగరంలోని 6వ డివిజన్ నాయకులు కులాచారి సంతోష్, సంజీవ్, మారుతిలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే సేవయే పరమావదిగా ప్రజలకు సేవ చేస్తున్నారని ఆయన బాగుండాలని మావంతు రక్తదానం చేశామని అన్నారు. అర్బన్ ప్రజలకు మరె న్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భరత్, సంజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

● ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో

నగరంలోని ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు



కాంగ్రెస్‌లో ఆహ్వానిస్తున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి, మే 12: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నాయకులు చేరారు. ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో మాజీ వైస్ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు జితేందర్‌నాయక్, సతీమణి జమున కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వెంట కొలిప్యాక్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో కూలిన టెంట్లు



టెంట్లు కూలిన దృశ్యం

ఎల్లారెడ్డి, మే 12: ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రమైన ఎల్లారెడ్డి జీవధాన్ పాఠశాలలో ఎన్నికలకు ఈవీఎంలను తరలించేందుకు జీవధాన పాఠశాలలో భారీగా టెంట్లు వేసి ఏర్పాట్లు చేశారు. అధికారులు అందుకు పోలింగ్ అధికారులు సరైన సమయానికి చేరుకున్నారు. అనంతరం ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ మొదలైన రెండు గంటల తరువాత పట్టణ కేంద్రంలో ఒక్కసారిగా వాతావరణం భారీగా ఈదురు గాలులు వీయడంతో పోలింగ్ అధికారులకు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలు ఈదురు గాలులకు కూలిపోవడంతో పోలింగ్ అధికారులు తప్పించుకుని జీవధాన్ పాఠశాల ఆవరణలోకి చేరుకున్నారు. ఈదురు గాలులతో పాటు భారీగా వర్షం కురియడంతో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ నిలిచిపోయింది. దాంతో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు తాత్కాలికంగా ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి వారికి ఈవీఎంలను అందజేసి ఆయా రూట్‌లలో ఉన్న 270 పోలింగ్ స్టేషన్‌లకు చేరుకునే విధంగా పోలింగ్ అధికారులను పోలీసు బందోబస్తు తరలించారు. అప్పటికే భారీ వర్షం కురుస్తుండటంతో పోలింగ్ అధికారులు వీవీప్యాడ్స్‌తో పాటు ఈవీఎంలు తడవకుండా పక్కన ఏర్పాటు చేసిన ప్లెక్సీలను కప్పుకుని ఇబ్బంది పడ్డారు. అనంతరం వర్షం త గ్గడంతో పోలింగ్ అధికారులను ఆయా పోలింగ్ స్టేషన్‌లోకి బస్సుల ద్వారా ఎన్నికల అధికారులతో పాటు పోలింగ్ అధికారులు తరలివెళ్లారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

మోపాల్, మే 12: ఈదురు గాలులు ఆదివారం సాయంత్రం విపరీతంగా వీచడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి, బాడ్సి, మంచిప్ప గ్రామా ల్లో ఈదురు గాలులతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు.దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఉన్న తాధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలను సందర్శించి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయో పరిశీలించి వాటి మరమ్మతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యుత్ అంతరాయాన్ని కలుగకుండా ఉండేందుకుసరఫరాను పునరుద్ధరించారని గ్రామస్థులు తెలిపారు. గ్రామాల్లో సుమారు విద్యుత్ స్తంభాలు కిందపడ్డాయని వాటి మరమ్మతులను చేస్తున్నామని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



కూలిన విద్యుత్ స్తంభాలు

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- కింగ్‌డమ్ ఆఫ్‌ది ఆప్స్
శాంతి	- టిల్లు స్క్వేర్
ప్రియా 70	- క్రిష్ణమ్మ
ప్రియా 35	- ప్రతినిధి-2

బాన్సువాడ

మహేశ్వరి	- బాక్
వెంకటేశ్వర	- కృష్ణమ్మ

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

